# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 86 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | ఆదివారం, 22 ఫిబ్రవరి 2026 | పేజీలు : 4







## జూనియర్ గ్రాడ్యుయేట్లు..

- సాన్ మారియాలో ఘనంగా స్నాతక దినోత్సవం
- పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా

2



# సేవాలాల్ మార్గంలో ప్రతీ ఒక్కరు నడవాలి

## ▪ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

పీడిత వర్గాల సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని, ఆయన చూపిన మార్గంలో ప్రతీ ఒక్కరు నడవాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని వరంగల్ కాశీబుగ్గలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని బంజారాలతో కలిసి నృత్యాలు చేశారు. సేవాలాల్ చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి డోలు వాయించారు.

*- మన చౌరాస్తా, వరరంగల్*

3






# విద్యార్థులపై ప్రత్యేక దృష్టి అభినందనీయం

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి
- సాన్ మారియాలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**జనగామ, మన చౌరాస్తా :** విద్యార్థులకు చదువుతో పాటు వారి మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంచేందుకు సాన్ మారియా యాజమాన్యం ప్రత్యేక దృషి సారించడం అభినందనీయమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని సాన్ మారియా స్కూల్లో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో చేసి ప్రారంభించారు. అలాగే స్కూల్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన స్విమ్మింగ్ పూల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి స్కూల్స్‌లో అన్ని సౌకర్యాలు కల్పించడం చాలా ముఖ్యం అన్నారు. ఆ దిశగా సాన్ మారియా స్కూల్ యాజమాన్యం అడుగులు వేయడం గొప్ప విషయం అన్నారు. స్కూల్ ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్ పిల్లలు ఆరోగ్యవంతంగా, నైపుణ్యవంతంగా ఎదగడానికి దోహదపడుతుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని, అందుకు తను ఎల్లవేళలా సహకరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, పాఠశాల చైర్మన్ టి.డెన్నిస్ రెడ్డి, డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, టి.మేరీ నీరజ, స్కూల్ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, మేనేజర్, చీఫ్ కోఆర్డినేటర్, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.





సోషల్ మీడియా

## ట్రెండింగ్..

### ప్రాణం లేని బొమ్మే.. ఊపిరి పోసింది

బుజ్జితల్లికి ఎంత కష్టమో..
జన్మనిచ్చిన తల్లేమో దూరమైపోయెను..
ఆలనాపాలనలేని ఆ చిట్టి జీవితం
ఆకలి, కన్నీళ్లతో నిండిపోయెను...

ఆకలి కేకలకు ఆకాశం గొల్లుమంటే..
'అమ్మా' అన్న ఆర్తనాదం..
వినే చెవులు, చేరదీసే చేతులు కరువై..
గుండె రోదనల మధ్య ఒంటరి నడక..
చీదరింపుల వలయంలో చిక్కుకున్న జీవితం..

ఆ వలయాన్ని తెంచింది.. ఓ బొమ్మ..
తల్లిలా దగ్గరికి చేరింది..
తన కౌగిలింతతో భరోసానిచ్చింది..
నిశ్శబ్దంతోనే ఓదార్చింది.

ప్రాణం లేకపోయినా
ప్రేమను నింపుకుంది..
ఊపిరి లేని ఆ బొమ్మ..
చిన్నిజీవికి ఆయువు పోసింది..



- బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్



## ట్రాన్స్‌జెండర్లకు చెక్కుల పంపిణీ

**జనగామ, మన చౌరాస్తా :** మహిళ, శిశు, దివ్యాంగ వయోవృద్ధుల సంక్షేమ శాఖ జనగామ జిల్లా కోదండరాములు ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్లకు ఆర్థిక పునరావాస పథకంలో చెక్కులను కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పంపిణీ చేశారు. ఉపాధి కల్పన లక్ష్యంగా చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కలెక్టర్ స్వయంగా జనగామ జిల్లాకు చెందిన ట్రాన్స్‌జెండర్స్‌కు ఆర్థిక పునరావాస పథకం కింద ఒక్కొక్కరికి రూ.75 వేల చొప్పున మొత్తం 3 యూనిట్లకు రూ.2.25 లక్షలను 100 శాతం సబ్సిడీతో చెక్కులు అందజేశారు.

## వెలిమినేడు పీఏసీఎస్ కు తాళం వేసిన రైతులు

**చిట్యాల, మన చౌరాస్తా :** నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు పీఏసీఎస్ కు శుక్రవారం సాయంత్రం వచ్చిన 560 యూరియా బస్తాలు, శనివారం ఉదయానికే ఆన్ లైన్లో మాయం కావడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ బుకింగ్‌లో బస్తాలు దొరక్కపోవడంతో కార్యాలయానికి రైతులు తాళం వేసి నిరసన తెలిపారు. రైతు సంఘం నాయకుడు వెంకటరెడ్డి స్పందిస్తూ... ఆన్లైన్లో యూరియా బస్తాలు బుక్ చేసుకున్న రైతుల వివరాలను బయట పెట్టాలని డిమాండ్ చేశారు.

## ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ల బహూకరణ

**పాలకుర్తి, మన చౌరాస్తా :** గూడూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ ఆధ్వర్యంలో ఇన్ఫోసిస్ సాఫ్ట్వేర్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్న రాపాక స్వాతి, CSR కోఆర్డినేటర్ రాపాక నాగరాజు కంప్యూటర్లు అందజేశారు. స్వాతి నాగరాజు మాట్లాడుతూ..శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంను మరింతగా అందిపుచ్చుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందుబాటులో ఉంటే పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా అన్ని రంగాలలో రాణించగలుగుతారన్నారు. విద్యార్థులు ఈ కంప్యూటర్ల ను ఉపయోగించుకుని చక్కటి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. గ్రామ సర్పంచ్ మాచర్ల స్వరూప పుల్లయ్య, ఉప సర్పంచ్ కళ్యాణ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## నూతన కౌన్సిలర్లకు సన్మానం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామలోని బాణాపురం ఇందిరమ్మ కాలనీ శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిలర్లలను ఘనంగా సన్మానించారు. బీసీ సెల్ జనగామ టౌన్ అధ్యక్షుడు పిట్టల సతీష్, బాణాపురం పద్మశాలి సంఘం సంఘం ఆధ్వర్యంలో 5 వార్డు కౌన్సిలర్ మిద్దెపాక భాస్కర్, 19వ వార్డు కౌన్సిలర్ దోర్నాల అనిత వెంకటేశ్వర్లు, 11వ వార్డు కౌన్సిలర్ ఎనగందుల అనుష కృష్ణ, 12వ వార్డు కౌన్సిలర్ వంగ ఉమా యుగేందర్‌ను సన్మానించారు. అనంతరం పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ చేనేత కార్మికులు, పద్మశాలి కుల సంఘాన్ని రానున్న రోజుల్లో బలోపేతానికి తమవంతుగా కృషి



చేయాలని కోరారు. కార్యక్రమంలో బాణాపురం పద్మశాలి సంఘం అధ్యక్షులు బిర్రు సిద్ధులు, గౌరవ అధ్యక్షులు దోర్నాల సుదర్శన్, కరుణాకర్, గుర్రం వాసుదేవ్, గాడిపెల్లి సక్కుబాయి, దోర్నాల కుమార్, గర్దాస్ మురళి, ఎనగందుల వెంకటేశ్, మధు, సాయి, వసంత, అందే సరిత పాల్గొన్నారు.




# సేవాలాల్ మార్గంలో నడవాలి

## మంత్రి కొండా సురేఖ

**వరంగల్, మన చౌరాస్తా :** పీడిత వర్గాల సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని, ఆయన చూపిన మార్గంలో ప్రతీ ఒక్కరు నడవాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని వరంగల్ కాశీబుగ్గలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని బంజారాలతో కలిసి నృత్యాలు చేశారు. సేవాలాల్ చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి డోలు వాయించారు. డిటిడిఓ నారాయణ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. బంజారాల ఆరాధ్య దైవం గురువు సంత్ సేవాలాల్ అని ఆయనను జగదాంబ మాత అంశంగా బంజారాలు భావిస్తారని తన జీవితాన్ని సమాజ సేవ కోసం అంకితం చేశారన్నారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ..



సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికం గా నిర్వహించడం అభినందనీయం అని, కేవలం బంజారాలకే కాకుండా అన్ని వర్గాల ప్రజల కోసం సేవలు అందించారన్నారు. జయంతి నిర్వహణ కమిటీ చైర్మన్ భూక్య మోతిలాల్ నాయక్, కార్పొరేటర్ లు పోశాల పద్మ, ఓని స్వర్ణలత భాస్కర్, వస్కుల బాబు, బాల్నే సురేష్, చింతాకుల అనిల్ కుమార్, బసవరాజు కుమారస్వామి, ఆర్ డి ఓ సుమ ఏ సి పి శుభం, ట్రైనీ ఐ పి ఎస్ మనీషా, కాంగ్రెస్ జిల్లా నాయకులు గోపాల నవీన్ రాజ్. గోర్ సిక్వాడి మీడియా వింగ్ అధ్యక్షులు బాలాజీ నాయక్, అధ్యక్షులు ఫణి కుమార్ పాల్గొన్నారు.



# బాలల హక్కుల పరిరక్షణ సమష్టి బాధ్యత

**హనుమకొండ, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు కంచర్ల వందన గౌడ్ తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (TGSCPCR) సభ్యురాలు కంచర్ల వందన గౌడ్ బాలల హక్కుల పరిరక్షణ అనేది సమాజంలోని ప్రతి ఒక్కరి సమిష్టి బాధ్యత అని, ఇందుకోసం అన్ని శాఖలు సమన్వయంతో, నిరంతర కృషి చేయాలని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా కమిషన్ బృందం శుక్రవారం హనుమకొండకు చేరుకుని, మూడు బృందాలుగా విభజించి జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో బాలల సంక్షేమం, రక్షణ చర్యల అమలు తీరును పరిశీలించింది. హనుమకొండ శ్రీనివాస నగర్‌లోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, టేక్ హోమ్ రేషన్ (THR) పొందుతున్న పిల్లలు మరియు ప్రీస్కూల్ విద్యార్థులకు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రీస్కూల్ కార్యకలాపాలను పరిశీలించి, పిల్లలతో ముచ్చటించారు. అక్షయపాత్ర పథకం ద్వారా అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత రిజిస్టర్లను పరిశీలించి నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మల్లికాంబ మనోవికాస కేంద్రం (బౌద్ధిక వికలాంగుల సంరక్షణ కేంద్రం)ను సందర్శించి మేధో వికలాంగత కలిగిన బాలబాలికల సంరక్షణ, పునరావాసం, ప్రత్యేక విద్యా విధానాల అమలు తీరును పరిశీలించారు. ప్రత్యేక విద్యాబోధకులు, థెరపిస్టులు అందిస్తున్న సేవలను సమీక్షించి, వ్యక్తిగత అభివృద్ధి ప్రణాళికలు (Individual Care Plans), థెరపీ సెషన్లు, జీవన నైపుణ్యాల శిక్షణ (Life Skills Training)పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, వైద్య పర్యవేక్షణ, భద్రతా ప్రమాణాలు, రికార్డు నిర్వహణ విధానాలను పరిశీలించారు. కంచరకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలన విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో బాలురకు మరుగుదొడ్ల సౌకర్యం లేక ఇబ్బందులు ఎదురవుతున్నట్లు విద్యార్థులు తెలియజేయగా, అక్కడే ఉన్న జిల్లా విద్యాధికారి శ్రీ గిరిరాజు గౌడ్ తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఇటీవల జరిగిన ఘటన నేపథ్యంలో మడికొండ తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి బాలికలతో మాట్లాడారు. సమస్యలకు దారి తీసిన పరిస్థితులను సమగ్రంగా తెలుసుకుని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన నివారణ చర్యలు తీసుకోవాలని యాక్టింగ్ ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. గుర్తించిన అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు ప్రారంభించామని తెలిపారు. మడికొండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటన ప్రధాన ఎజెండా కమిషన్ పర్యటించిందని అన్నారు. కాగా కమిషన్ సభ్యుల వెంట జిల్లా సంక్షేమ అధికారి ఎం విశ్వజ, డెమో అశోక్ రెడ్డి, ఇంచార్జి డిసిపివో ఎస్ ప్రవీణ్ కుమార్, ఎఫ్ఆర్వో రవికృష్ణ తదితరులు ఉన్నారు.

# ముల్కనూరులో ఉచిత మెగా వైద్య శిబిరం

## పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ, మన చౌరాస్తా :** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం సందర్శించారు. హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జనగామ ప్రభుత్వ వైద్య కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. శిబిరంలో ఓపి నమోదు, ప్రాథమిక పరీక్షల కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు. జనరల్ ఫిజీషియన్ విభాగాలతో పాటు ఎముకలు, శస్త్ర చికిత్స, పిల్లలు, చెవి ముక్కు గొంతు, చర్మవ్యాధి, కంటి, స్త్రీ వైద్య నిపుణులు వైద్య సేవలను, ఈసీజీ, ఎక్సరే పరీక్షలు నిర్వహిస్తుండగా కలెక్టర్ సందర్శించి ఆయా విభాగాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ కౌంటర్ ను కలెక్టర్ సందర్శించి అందుబాటులో ఉన్న మందులను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు సూచించారు. జనగామ వైద్య కళాశాల, జిల్లా




ఆసుపత్రి జనగామకు చెందిన ఎనిమిది విభాగాల నుండి స్పెషలిస్ట్ వైద్యులు ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. ముల్కనూర్, వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని డాక్టర్లు ఏఎన్ఎంలు, ఆశా లు, మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ కార్యదర్శులు సంబంధిత గ్రామ ప్రజలను గుర్తించి శిబిరానికి పంపించగా వివిధ విభాగాల వైద్యులు పరీక్షించారు. ఈ శిబిరంలో 14 మంది స్పెషలిస్ట్ వైద్యులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నుంచి డాక్టర్లు సూపర్వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసీ ఆఫీసర్లు , రేడియోగ్రాఫర్లుపారామెడికల్ సిబ్బంది , ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు మొత్తం 75 మంది పాల్గొన్నారు. ఈ శిబిరంలో 863 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య, స్థానిక సర్పంచ్ ప్రమోద్ రెడ్డి, ఉప సర్పంచ్ కే.మమత, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్, వంగర సర్పంచ్ గజ్జల సృజన రమేష్, ఎర్రబెల్లి సర్పంచ్ కాలేరు శ్రవణ్, విశ్వనాథ కాలనీ సర్పంచ్ కస్తూరి సుధాకర్, ధర్మారం సర్పంచి గోపగోని తిరుపతి, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, స్థానిక తహసిల్దార్ రాజేష్ ఎంపీడీవో వీరేశం , జనగామ నుంచి డాక్టర్ డాక్టర్ సంజీవయ్య, డాక్టర్ హైమావతి డాక్టర్ సుప్రియ, డాక్టర్ శ్వేత డాక్టర్ మానస్, డాక్టర్ ఉదయ్, డాక్టర్ సుష్మ, డాక్టర్ ప్రశాంత్ , డాక్టర్ వర్షిణి, ముల్కనూరు, వంగర ఎల్కతుర్తి వైద్యాధికారులు డాక్టర్ స్వప్న, డాక్టర్ రెహమాన్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ భార్గవ్, డాక్టర్ సురేష్, పల్లెదవ ఖానా వైద్యాధికారులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రెహమాన్, డెమో వి అశోక్ రెడ్డి, హెచ్ ఈవోలు రాజేశ్వర్ రెడ్డి మోహన్ పాల్గొన్నారు.





# అక్షరాల కోటి..

'ధమాకా' తర్వాత హీరోయిన్ గా శ్రీలీల ఖాతాలో ఒక్క హిట్టు కూడా పడలేదు. బాలకృష్ణ- అనిల్ రావిపూడి కాంబినేషన్లో వచ్చిన 'భగవంత్ కేసరి' హిట్ అయినా.. అందులో శ్రీలీల హీరోయిన్ కాదు. అయినప్పటికీ దాని సక్సెస్ క్రెడిట్ శ్రీలీల ఖాతాలో పడలేదు.'స్కంద' 'ఆదికేశవ' 'ఎక్స్ట్రా ఆర్డియనరీ మెన' 'గుంటూరు కారం' 'రాబిన్ హుడ' 'జూనియర' 'మాస్ జాతర' 'పరాశక్తి' ఇలా అన్నీ డిజాస్టర్లే. వేరే హీరోయిన్ ట్రాక్ రికార్డు ఇలా ఉంటే.. ఈపాటికి దుకాణం సర్దేసేది. కానీ శ్రీలీల ఆ విషయంలో లక్కీ అనే చెప్పాలి. ఇన్ని డిజాస్టర్లు పడినప్పటికీ.. ఆమె డిమాండ్ ఏమీ తగ్గలేదు. ఇప్పటికీ ఆమె కోటి రూపాయలు పారితోషికం అందుకుంటుంది.  ప్రస్తుతం ఆమె హిందీలో 2 సినిమాల్లో నటిస్తుంది.అవి రెండూ క్రేజీ ప్రాజెక్టులే. మరోవైపు తమిళంలో క్రేజీ ఆఫర్లు అందుకుంటుంది. ధనుష్ 50వ సినిమాలో సాయి పల్లవితో పాటు మరో హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే అజిత్ హీరోగా అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా హీరోయిన్ గా నటిస్తుంది. మరోవైపు పవన్ కళ్యాణ్ కి జోడీగా 'ఉస్తాద్ భగత్ సింగ' సినిమాలో నటించింది. హరీష్ శంకర్ దర్శకత్వం వహించిన సినిమా అది. మార్చి 26న రిలీజ్ అవుతుంది. ఈ సినిమాకి సంబంధించి శ్రీలీల తన పాత్రకి డబ్బింగ్ చెప్పడం కూడా పూర్తయ్యింది. ఈ ఒక్క సినిమా హిట్ అయితే.. శ్రీలీల ఫ్లాప్స్ నుండి బయటపడినట్టే. దర్శకుడు హరీష్ శంకర్ కి కూడా ఫ్లాప్స్ లో ఉన్న హీరోయిన్స్ ని బయటపడేసిన ట్రాక్ రికార్డ్ ఉంది. సో శ్రీలీలకి గుడ్ టైమ్ స్టార్ట్ అయినట్టే...!



Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**